# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 98 గుంటూరు, గురువారం 18-12-2025 పేజిలు : 4 వెల. 2/-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఎస్ ఐ పి గోపి కి చిరు సన్మానం



**(క్రైం కౌంటర్ )(నాయక్)** (బెల్లంకొండ )నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి.గోపి ని పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుంజా గంగారావు చంద్రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్సై పి గోపి మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అట్టి వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నితీష్, మణికంఠ, ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్నివేళలా పూర్తి అండదండలు అందిస్తుంది,,



పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ,పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణం చేయడమే కాక భవిష్యత్తు లో ఈ ట్రస్ట్ ద్వారా విస్తృత సేవలు అందిస్తాం.... డూండీ రాకేష్ ,చైర్మన్ ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య సంక్షేమ మరియు అబివృద్ధి కార్పొరేషన్..........పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలో మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో, మంగళవారం రాత్రి సత్తెనపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘము ఆద్వర్యంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం,లైబ్రరీ మరియు మోమోరియల్ ట్రస్ట్ విధి,విధానాలు గురించి ఈ సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమానికి సభా నిర్వహణ సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్య వైశ్య సామాజిక వర్గానికి అనేక అంశాల్లో పెద్ద పీఠ వేసింది అని అనేక జి.ఓ లు చేసింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు విచ్చేసి అనేక అంశాలపై సవివరంగా మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో ఆర్య వైశ్యులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి తెలియజేశారు.పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘము ఆర్య వైశ్య సోదర, సోదరీమణులకు ఎల్లవేళలా అందదండలు అందిస్తాము అని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట కార్యదర్శి చౌట శ్రీనివాసరావు మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ గారు సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆర్య వైశ్య సామాజిక వర్గానికి అన్ని అంశాల్లో అండదండలు అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డూండీ రాకేష్,అత్తులూరి సుబ్బారావు, చౌట శ్రీనివాసరావు , ఐ.వి.ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు), పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు, అన్నం సుబ్రమణ్యం,జవ్వాజి రామమోహనరావు,పోతుగంటి రామకోటేశ్వరరావు,దివ్వెల శ్రీనివాసరావు, చిల్లంచర్ల కళ్యాణ్, దేవరపల్లి కాశీ,నోముల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## మేడికొండూరు కానిస్టేబుల్ మస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి...





న్యాయవాదులను , న్యాయవాద వృత్తిని కించపరచటమై కాక రాజీ పేరుతో కక్షిదారుడును తీవ్రంగా బెదిరించి అవమాన కరమైన భాషను ఉపయోగించిన మేడికొండూరు కానిస్టేబుల్ మస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి....గంగూరి అజయ్ కుమార్, అధ్యక్షులు, సత్తెనపల్లి బార్ అసోసియేషన్.......పల్నాడు జిల్లా, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆద్వర్యంలో సత్తెనపల్లి న్యాయవాదులు సత్తెనపల్లి పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో విధులను రెండవ రోజు కూడా విధులు బహిష్కరించి, న్యాయదేవత విగ్రహం వద్ద ముక్తకంఠంతో తీవ్ర నినాదాలు చేస్తూ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు.మంగళవారం నుంచి న్యాయవాదులు సదరు కానిస్టేబుల్ మస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నా కూడా పోలీస్ ఉన్నతాధికారుల్లో ఎలాంటి స్పందన లేదని గంగూరి అజయ్ కుమార్ అన్నారు. ఈ సంఘటనను వ్యతిరేకిస్తూ పిడుగురాళ్ళ,నర్సరావుపేట బార్ అసోసియేషన్ వారు నిన్న విధులను బహిష్కరించారు. ఈ సంఘటనకు బాధ్యులు అయిన కానిస్టేబుల్ మస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోకపోతే ఇది న్యాయవాదుల రాష్ట్ర ఉద్యమం గా తీవ్ర రూపం దాల్చుతుంది అని అన్నారు. లిచిత్తూరు లో మహిళా న్యాయవాదిని అక్కడ పోలీస్ అధికారి రాజీ పేరుతో ఆమెను తీవ్రంగా బెదిరించిన సంఘటనను కూడా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్,బార్ అసోసియేషన్ కార్యవర్గం మరియు దాదాపు 100 మంది న్యాయవాదులు పాలొన్నారు.

## ఏది ఫ్రీ కాదు: నిర్మలా సీతారామన్



ప్రస్తుతం గ్లోబల్ ట్రేడ్ ఫెయిర్ గానీ, ఫ్రీ గానీ లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. టారిఫ్లు, నాన్ టారిఫ్ అడ్డంకులు ఆర్థిక సాధనాలుగా కాకుండా వ్యూహాత్మక ఆయుధాలుగా మారిపోయాయని ఆరోపించారు. కానీ, భారత్ ఎప్పుడూ టారిఫ్లను ఆయుధాలుగా ఉపయోగించలేదని చెప్పారు. దేశీయ పరిశ్రమలు, ఉపాధిని కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఇండియా ఎకనామిక్ కాన్ క్లేవ్ 2025లో ఆమె ఈ

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా..

### రూ. 2.5 కోట్ల చెక్‌తోపాటు ఉద్యోగం..

**అమరావతి, డిసెంబర్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** క్రీడారంగంలో రాణిస్తున్న యువ ప్రతిభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన యువ మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున భారీ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం నాడు శ్రీచరణిని సత్కరించి, రూ. 2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. టీమిండియా అండర్-19 మహిళల జట్టు టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీచరణి ఒకరు. ఈ ఘనత సాధించినందుకు గాను గతంలో ప్రభుత్వం ఆమెకు నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ఆ హామీని నెరవేరుస్తూ, ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్ ఆమెకు ఈ రివార్డును అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

**మంత్రి నారా లోకేష్ ఏమన్నారంటే..**

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "తెలుగు అమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మన రాష్ట్రానికి గర్వకారణం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి," అని ఆకాంక్షించారు. ఈ నగదు ప్రోత్సాహకం ఆమె భవిష్యత్ శిక్షణకు, క్రీడా అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇంతటి భారీ ప్రోత్సాహకం లభించడం పట్ల శ్రీచరణి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచినందుకు మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో భారత సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మరింతగా రాణిస్తానని శ్రీచరణి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలకు ఎర్రగా మారిన బీచ్..



ఇరాన్‌లోని హొర్మోజ్ ద్వీపంలోని 'సాహెల్ సోర్?' (ఎర్రటి బీచ్) వద్ద కురిసిన భారీ వర్షాల కారణంగా అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది.

వర్షపు నీరు బీచ్‌లోని ఎర్రటి మట్టిని (ఐరన్ ఆక్సైడ్) సముద్రంలోకి తీసుకురావడంతో, తీరం వెంబడి రక్తం రంగులో ఉండే కెరటాలు ఎగిసిపడ్డాయి. పర్యాటకులను అబ్బురపరిచిన ఈ అరుదైన 'బ్లడ్ రెయిన్' లాంటి దృశ్యం, నేలలోని హేమటైట్ ఖనిజం వల్ల ఏర్పడింది అని చెబుతున్నారు

# అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల లక్ష రూపాయలు విరాళం...



గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి: కోరుకొండ గ్రామంలోని శ్రీ వల్లిదేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు పురస్కరించుకొని, ఈనెల 23వ తేదీన అలయం వద్ద నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 25 లక్షలు రూపాయలతో వేలాయుధం చేయించడం జరుగుతుందన్నారు. కోరుకొండతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఆలయాల అభివృద్ధికి లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవలే కోరుకొండలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. షష్టి మహోత్సవలు పురస్కరించుకొని 23వ తేదీన నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి, తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు అచ్చారావు, మధు, శ్రీను, గణేష్, నాగు పాల్గొన్నారు..

# పమిడిపాడు లో సామాజిక భవనం నిర్మాణ పనులు పరిశీలన!



కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ పమిడిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు బుధవారం సామాజిక భవనం నిర్మాణ పనులను సొసైటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాగర్లమూడి జయకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా నిర్మాణ కట్టడాలకు నీరు తడపడం పట్ల స్థానికులు హర్ష వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్ హోదాలో ఉండి నిర్మాణ పనులలో భాగస్వాములు కావటం అభినందనీయమని పలువురు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ తాను కార్యకర్త స్థాయి నుంచి ఎదిగినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధి, కార్యకర్తలు, ప్రజలు కోసం కష్టపడటమే తన ముందు ఉన్న లక్ష్యం అని తెలియజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో పమిడిపాడు గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని జయకృష్ణ చెప్పారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# మల్లవరం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన వైసిపి సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి

గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ముమ్మన గంగరాజు, ముమ్మన పెద్దకాపు, యల్లంశెట్టి వీర్రాజు, యల్లంశెట్టి వెంకటరమణ, కర్ణం నూక రత్నం ఐదు కుటుంబ లకు చెందిన రెండు తాటాకుల ఇల్లు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయి వారు పూర్తి నిరాశ్రయులయ్యారు.అగ్ని ప్రమాదంతో సుమారు గా 15 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని మహిళలు జీవన భృతి కోసం ఉపయోగించే " కుట్టు మిషన్లు " కాలి బూడిదైనవని తెలుసుకుని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శ్రీ జ్యోతుల రామస్వామి గారు పరామర్శ చేసి వార్కి ఐదు కుటుంబాలకు ఐదు బియ్యం ప్యాకెట్లు ,కూరగాయలు మూడు కుటుంబాలకు గ్యాస్ స్టౌవ్ కిట్స్ ఇద్దరు మహిళలకు 2-కుట్టు మిషన్లు 10 దుప్పట్లు అందించారు ఈ కార్యక్రమంలో %హా=జూ% గ్రామ నాయకులు వైస్ ఎంపీపీ గోకాడ చిట్టిబాబు,



పైలా కళ్యాణ్, అల్లం వెంకన్న, గోరుముచ్చు చిట్టిబాబు, అప్పికొండ రమణ, గంధం నగేష్ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేత.



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని 33కెవి దుర్గి ఫీడర్ మరియు 33 కెవి అగ్నిగుండాల ఫీడర్ లను ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది,ఎందుకు అనగా 33/11కెవి కోలగొట్ల సబ్టేషన్ నందు ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ మరియు మాచర్ల టౌన్ లోని చంద్రవంక బ్రిడ్జి పక్కన పాత కండక్టర్ను తీసివేసి కొత్త కండక్టర్ ను ఏర్పాటు చేయుట గురించి కనుక 33/11 కెవి దుర్గి, ముటుకూరు,కోలగొట్ల, ధర్మవరం, రాయవరం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కనుక ఆ యొక్క గ్రామాలు,ప్రాంతాలలోని ప్రజలు విద్యుత్తు సంస్థకు సహకరించవలసిందిగాడిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓఎస్డి,మాచర్ల ఏ.రామయ్య తెలిపారు.

# షాలెం మినిస్ట్రీ కొచ్చర్ల సెమీ క్రిస్మస్ వేడుకలు- ఇత్తడి కుమార్




క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: కొచ్చర్ల గ్రామంలో సాలెం మినిస్ట్రీ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇతడే కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రీస్తు గురించి ఒక రక్షకుడు గురించి ఎంతోమందికి క్రీస్తు బోదలు అందిస్తూ సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుతున్నారు. అనేక మందికి దుప్పట్లు పంపిణీ చేశారు విద్యాదరి శ్యామ్ , పాస్టర్లకు బట్టలు అందించిన దాతలు గాంధీ బాబు, దావల బ్రదర్స్, ఓ జాయ్ బాబు, అందించారు, కార్యక్రమంలో ప్రభుదాసు రామకోటి, రమేషు ,పిటరు, శివాజీ ,పాల్గొన్నారు

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై శిక్షణ కార్యక్రమం




క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం : మండలంలోని అన్ని సచివాలయ ల సిబ్బందికి బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ చేత మండలము లోని అందరు సచివాలయ సిబ్బంది కి శిక్షణ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమమునకు మండల జి.ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి జే. మరియమ్మ మరియు మండలము లోని అందరు పంచాయతి కార్యదర్శులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మరోసారి మార్కింగ్



ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 17 : ఒంగోలు నగర అభివృద్ధిలో కీలకమైన ట్రంక్రోడ్డు విస్తరణ పనులు ఊపందుకున్నాయి. బుధవారం మరోసారి మార్కింగ్ చేశారు. వాస్తవానికి 100 అడుగుల విస్తరణకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. వ్యాపారుల నుంచి అభ్యంతరాలు రావడంతో కొంతమేర కుదించారు. ఇటీవల కాలంలో కార్పొ రేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు సెంటర్ మార్కింగ్ చేసి, స్కెచ్ను సిద్ధం చేశారు. రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి నష్టపరి హారం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. నగరంలోని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి వద్ద నుంచి మస్తాన్ దర్గా సెంటర్ వరకు రోడ్డును విస్తరించనున్నారు. ఇప్పటివరకు 62 అడుగుల నుంచి 49 అడుగులు మాత్రమే ఉండగా, ఇరువైపులా 40 అడుగులు విస్తరించనుండటంతో80 అడుగుల వరకు రోడ్డు వెడల్పు కానుంది. రెండు వారాల క్రితం వ్యాపారులకు నోటీసులు జారీచేసిన అధికారులు నాలుగు రోజుల క్రితం మార్కింగ్ చేశారు. తాజాగా మరోసారి మార్కింగ్ చేసిన అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేశారు. కాగా ట్రంక్రోడ్డు విస్తరణ పనులకు షాపుల యజమానులు, వ్యాపారులు నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనరు వెంకటేశ్వరరావు కోరారు.

# విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానం సాధించిన నీలిమ



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం :వేటపాలెం మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను మండల ఎంఈఓ జె. సుబ్బయ్య బుధవారం దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈప్రదర్శనలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, మరియు ఉన్నత పాఠశాలల టీచర్లు మరియు విద్యార్థులు వ్యక్తిగత మరియు గ్రూపు విభాగాలలో సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని బత్తుల. నీలిమ ప్రకృతి వనరులతో సుస్థిరాభివృద్ధి అనే థీమ్ తో సైన్స్ ప్రాజెక్ట్ ని ప్రదర్శించి టీచర్ విభాగంలో, దేశాయిపేట హైస్కూల్ విద్యార్థులు వ్యక్తిగత మరియు గ్రూప్ విభాగాలలో ప్రథమ స్థానం సాధించారు. వీరు 19వ తేదీన బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించబడు జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో పాల్గొంటారు. న్యాయ నిర్ణేతలుగా కె. షణ్ముఖి, ఎన్. సూర్యనారాయణ, జె. శ్రీనివాసరావు వ్యవహరించారు. విజేతలకు దేశాయిపేట మరియు వేటపాలెం ప్రధానోపాధ్యాయులు డి. విజయలక్ష్మి, డి.సరోజిని, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ డి. శ్రీనివాసరావు, మాల్యాద్రి, ఏ.వి. సుబ్బారావు, కె. సోమశేఖర్, కె.సరళాదేవి, జి. గురుమణి, రాంబాబు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# అవార్డు గ్రహీతకు అభినందనలు గార్లపాటి దాసు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సదర న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్( ఏ పి ఎస్ డి సి ఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ లోతేటి శివశంకర్ ( ఐ ఎ ఎస్ ) కు న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా జాతీయస్థాయిలో బెస్ట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు 2015 ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందుకున్న సందర్భముగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తరుపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు గార్లపాటి దాసు మరియు పెద్దిటి పౌలేష్. కోట సుబ్బు మాదిగ. మల్లెల అశోక్. బంక శ్రీనివాసరావు. వట్టెపు మరియదాసు. పల్లెపోగు ఆరోగ్య రవిరాజు. యాసారపు బాబు. శ్రీమతి సుధారాణి మొదలగువారు.

# నూతన నాయి బ్రాహ్మణ కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** చీరాల: చీరాల – పేరాల పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. పదవులను బాధ్యతగా తీసుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నాయి బ్రాహ్మణులు సంఘటితంగా ఉండి సమస్యల సాధనకై కృషి చేస్తామని కోరువాడ సత్యనారాయణ అన్నారు. ఈనెల 2వ తేదీన చీరాల రోటరీ కమ్యూనిటీ హాల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఇచ్చిన పదవులను బాధ్యతగా స్వీకరించి సంఘీలందరి సమిష్టి కృషితో సంఘ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని తెలిపారు. సంఘ పెద్దల సలహాలు సూచనలతో ముందుకు సాగుతామని నూతన కార్యవర్గం స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వల్లూరి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వల్లూరి శ్రీనివాసరావు, కోశాధికారి మేడిశెట్టి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రభుత్వ వైద్యశాల నందు బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అక్షిత లు పాల్గొని సెమీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. శాంతికి దిక్సూచిగా కొవ్వొత్తులతో క్రీస్తును స్తుతిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్షిత, రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభు ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో అందరం నడవాలని అన్నారు. ఆయన మార్గంలో నడిచినప్పుడే ఆయన రాకడలో పరలోకం కి వెళతామని వారు చెప్పారు. అందరూ మారుమనస్సు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ ఆఫీసర్ బుజ్జిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐజేయు సభ్యునిగా నియమితులైన మాగులూరి రాంబాబు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం** మాచర్ల నియోజకవర్గం సూర్య దినపత్రిక ఇంచార్జ్ మాగులూరి రాంబాబు ఐ జే యు సభ్యునిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయూ)లో నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా నియామకాన్ని నిర్ణయించిన ఐజేయూ అధ్యక్షులు పెద్దలు శ్రీనివాసరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ప్రతిపాదించిన ఏపీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, పల్నాడు జిల్లా అధ్యక్షులు నంద్యాల జగన్మోహన్,పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డివి ఆర్కె భవన్, పుల్లెంశెట్టి నాగరాజు,బలపరిచిన జర్నలిస్టు మిత్రులు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైం కౌంటర్ న్యూస్, పులిమెల మాణిక్యం మాగులూరి రాంబాబుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జీవితంలో మరి ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా మాగులూరి రాంబాబు క్రైం కౌంటర్ న్యూస్ పల్నాడు టీం ఆశీర్వదించారు.



# గొర్రెల కాపరులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వానికి డిమాండ్.!!

**పెద్దవడుగురు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 17 రిపోర్టర్ సి. రాము:** పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపురులతో కలిసి గొర్రెలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూమేము గొర్రె కాపురులతో కలిసి వారి జీవన విధానం పైన అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు మా దృష్టికి విషయాలు తెలియ జేయడమే మంటే మేము మా పూర్వీకుల నుంచి గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం కానీ రాను రాను మా జీవన పరిస్థితి అ గమ్య గోచరంగా తయారవుతున్నది ఎందుకనగా ఈ రోజు నూరు గొర్రెలు కొనుగోలు చేయాలంటే 10 నుంచి 12 లక్షల ఖర్చు అవుతుంది ఆ తర్వాత మేపు ఖర్చులు మందు ఖర్చులు అన్ని దాదాపుగా లక్ష పైగా ఖర్చు అవుతుంది వాటిలో ఆదాయం వస్తుంది అని అనుకుంటే అది కూడా రాకపోగా మధ్య మధ్యలో బొబ్బ వ్యాధి, మశూచి, గిట్ట వాపులు ,మూతి వాపులు, పుర్రు వ్యాధులు రావడం వల్ల చాలా గొర్రెలు చనిపోవడం జరుగుతున్నది బయట మందులు కొనుగోలు చేయాలంటే విపరీతమైన ధర ఉంటుంది.కానీ ప్రభుత్వం అయితే సరిగా మాకు మందులు అందించడం లేదు సకాలంలో వ్యాధులు వచ్చిన వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులు స్పందించి మాకు



మందులు వ్యాక్సిన్స్ అందిస్తే కొంత ఊరట కలిగిస్తుంది లేకుంటే పూర్తిగా నష్టపోవడం జరుగుతున్నది. మరొక విషయం ఏమిటంటే గ్రామ శివారులో వర్షాకాలము మేపుకొని వేసవికాలం అంతా బళ్లారి ఆదోని ప్రాంతాలకు పోయి అక్కడ మేపులు కొనుగోలు చేసి గొర్రెలు మేపాల్సి వస్తుంది వాటి వలన అధిక ఖర్చు అవుతున్నది అందుకోసం ప్రభుత్వం మాకు ప్రోత్సాహాలు ఇవ్వాలని మా దృష్టికి తీసుకురావడము జరిగింది. అందుకోసం ఏపీ రైతు సంఘముగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. గొర్రె

# ప్రజల వద్దకు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోండి ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే తపనతో ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం అన్నారు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని 19వ రోజు క్రోసూరు మండలం హసనాబాద్ గ్రామంలో నిర్వహించారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు .గ్రామ స్థాయి నుండి ప్రజల సమస్యల పరిష్కారం,గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ పర్యటన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి , ఎమ్మార్వో నాగరాజు, ,ఎండిఓ జి . రవికుమార్ , ఈపిఓపిఆర్డి శ్రీనివాసరావు, ,మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అర్తిమల్ల ఆధ్వర్యంలో పల్నాడు ఎక్స్ప్రెస్ రేపల్లె ప్యాసింజర్ హాల్ట్ కల్పించాలని వినతి





పల్నాడు ఎక్స్ప్రెస్ , రేపల్లె సికింద్రాబాద్ ఫాస్ట్ ప్యాసింజర్ పెదకూరపాడు గ్రామంలో హాల్టు కల్పించాలని అర్తిమల్ల ఆధ్వర్యంలో బుధవారం పెదకూరపాడు గ్రామానికి వచ్చిన దక్షిణ మధ్య రైల్వే (జెడ్ ఆర్ యు సి సి) మెంబర్ కి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం ఎక్కువ జనాభా కలిగిన ప్రాంతమని పెదకూరపాడు అమరావతి మండలంలో ఎంతోమంది ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే అసౌకర్యానికి గురవుతున్నారని ఎప్పటినుండో పరిసర ప్రాంతాల ప్రజలు నాయకులతో కలిసి అధికారులకు సమస్య విన్నవించిన పరిష్కారం కావట్లేదని తెలిపారు . ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే రైళ్లు హాల్టు కలిగే విధంగా సంబంధిత గౌరవ అధికారిని బోర్డు సభ్యులు సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని ఆయన కోరారు రెండు నెలలలో హాల్టు కల్పిస్తామని ఆమె మాట ఇచ్చారు .ఈ కార్యక్రమంలో అమరావతి పెద్దకూరపాడు మండలాల ప్రాంత ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# బండపై బాదుడు గ్యాస్ సిలిండర్‌లపై అదనంగా డెలివరీ చార్జి

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** త్రిపురాంతకం, డిసెంబరు 17 : ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల పనితీరు, పథకాల అమలు.. ఇలా ప్రతిదానికీ సర్వే నిర్వహించే క్రమంలో ఐవీఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం) కాల్స్ బాగా ఉపయోగపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల గ్యాస్ వినియోగదారుల నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రభుత్వం సమాచారం రాబట్టగా జిల్లాలో గ్యాస్ బండపై బాదుడు గురించి ఇబ్బడిముబ్బడిగా ఫిర్యాదులు అందాయి. డెలివరీ బాయ్స్ ప్రవర్తన, అధికమొత్తం వసూళ్లు, రశీదులు ఇవ్వకపోవడం, డెలివరీ సమయంలో ఆన్‌లైన్ పేమెంట్‌కు అంగీకరించకుండా నగదు ఇవ్వాలని డిమాండ్ చేయడాన్ని వినియోగదారులు ప్రధానంగా ప్రస్తావించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ గణాంకాలను జాయింట్ కలెక్టర్లకు ప్రభుత్వం పంపించింది. తక్షణమే దీనిపై దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. దీంతో జిల్లాలో ఎక్కువ ఫిర్యాదులు అందిన 15 ఏజెన్సీలకు, గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనంగా వసూళ్లు చేస్తున్నారన్న కారణంతో మరో 9 ఏజెన్సీలకు జేసీ నోటీసులు జారీ చేశారు.

వసూళ్లు షరామామూలే వినియోగదారులు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయనప్పటికీ ఏళ్లతరబడి గ్యాస్ బండపై అదనపు బాదుడు వ్యవహారం నడుస్తూనే ఉంది. డెలివరీ బాయ్స్ వసూలు చేస్తున్న అదనపు మొత్తాల నుంచి వాటాలు తీసుకునే ఏజెన్సీ నిర్వాహకులు కొందరైతే, నామమాత్రపు జీతాలు ఇస్తూ అదనపు సంపాదనతో నెట్టుకురండి అని నియమించినవారు మరికొందరు. డెలివరీ సమయంలో చాలామంది వినియోగదారులకు అవగాహన లేకపోవడంతో బాయ్స్ అడిగినంత ఇచ్చి బండ తీసుకొంటున్నారు. ఇలా ప్రతి సిలిండర్‌పై తక్కువలో రూ.20 నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇదే విషయం ఐవీఆర్ఎసకు స్పష్టంగా వినియోగదారులు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా పేమెంట్ చేసుకునే వెసులుబాటు ఉన్నా నగదు రూపంలోనే ఇవ్వాలని డెలివరీ బాయ్స్ కొందరు అడుగుతున్నారని ఫిర్యాదులు అందాయి. అలాగే సమీప గ్రామాల వినియోగదారుల నుంచి రవాణా చార్జీల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. నిర్దేశిత దూరం వరకు చార్జీ లేకుండా గ్యాస్ అందించాల్సి ఉన్నప్పటికీ అందరివద్ద రవాణా చార్జీల పేరుతో వసూళ్లు చేస్తున్నట్లు వినియోగదారులు చెప్తున్నారు. స్థానిక సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ కరువవడం, ఇతర అధికారిక తనిఖీలు లేకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులది కూడా ఆడిందే ఆటగా మారింది.

గ్రామాల్లో అనధికార రీఫిల్లింగ్ సెంటర్లుగ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న గ్యాస్ స్టౌవ్‌లకు, ఇతర వినియోగాలకు రీఫిల్లింగ్ చేసే సెంటర్లు కూడా అనధికారికంగా గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, డెలివరీబాయ్స్ ఆ?ధీనంలో నడుస్తున్నాయి. వీరికి గృహ వినియోగ సిలిండర్‌లను అందజేస్తుండగా వాటితో ఇతర వినియోగాలకు రీఫిల్లింగ్ చేసి భారీగా ఆర్జిస్తున్నారు. అందులో అందరూ వాటాలు వేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా రీఫిల్లింగ్ సెంటర్లకు తప్పనిసరిగా ప్రభుత్వం లైసెన్స్ (అనుమతి) ఇవ్వాలి. తగిన ప్రామాణికాలు ఉంటేనే అనుమతిస్తారు. అగ్ని ప్రమాదాలు నివారించే పరికరాలతోపాటు రీఫిల్లింగ్‌ను సుశిక్షితులైన వారు మాత్రమే చేయాల్సి ఉంది. వీటన్నింటినీ తుంగలో తొక్కి అక్రమ వ్యాపారానికి చేదోడుగా ఏజెన్సీ నిర్వాహకులే వ్యవహరిస్తూ అనధికారిక రీఫిల్లింగ్ సెంటర్లను ప్రోత్సహిస్తున్నారు. ఇటువంటి సెంటర్లు పలుచోట్ల దర్శనమిస్తున్నాయి.ఫిర్యాదులు వచ్చిన ఏజెన్సీలు ఇవీ..పశ్చిమ ప్రాంతంలో వివిధ ఏజెన్సీలపై ఐవీఆర్ ఎస్‌లో వినియోగదారులు ఫిర్యాదులు చేశారు. వాటిలో కొమరోలు, పెద్దారవీడు, పుల్లలచెరువు, కనిగిరి, రాచర్లలో రెండు, అర్ధవీడు, మార్కాపురం, కురిచేడు, ఎర్రగొండపాలెంలో రెండు, కొనకనమిట్ల, ముండ్లమూరు, తాళ్లూరు, పొదిలి ఏజెన్సీలు ఉన్నాయి. వీటన్నింటికీ జేసీ గోపాలకృష్ణ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇకనుంచైనా తరచూ మండల, జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణతో తనిఖీలు జరుగుతుంటే కొంతవరకైనా ఈ అక్రమ బాదుడు వ్యవహారాన్ని అరికట్టవచ్చని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

# సినిమా



## అల్లు అర్జున్ రిజెక్ట్ చేసిన కథతో సినిమా చేసిన ఆ టాలీవుడ్ హీరో..

చాలా మంది హీరోల్లాగే అల్లు అర్జున్ కూడా కొన్ని సినిమాలను రిజెక్ట్ చేశాడు. డేట్స్ అడ్జెస్ట్ అవ్వకపోవడమో, స్టోరీ సూట్ కాకపోవడమో, కథ నచ్చకపోవడమో.. ఇలా వివిధ కారణాలతో బన్నీ వదిలేసిన సినిమాలు చాలా నే ఉన్నాయి. అందులో కొన్ని బ్లాక్ బస్టర్స్ అవ్వగా కొన్ని బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా పడి అల్లు అర్జున్ జడ్జ్ మెంట్ కరెక్ట్ అని నిరూపించాయి. అలా అల్లు అర్జున్ రిజెక్ట్ చేసిన ఒక సినిమాతో ఒక క్రేజీ హీరో సూపర్ సక్సెస్ ని సాధించాడు. వివరాల్లోకి వెళితే.. విక్రమ్ కే కుమార్ కు ట్యాలెంటెడ్ డైరెక్టర్ గా పేరుంది. 13 బి, 24, మనం వంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలను తెరకెక్కించారు విక్రమ్ కే కుమార్. అలాగే యూత్ స్టార్ నితిన్ కు 'ఇష్క్' రూపంలో బ్లాక్ బస్టర్ కూడా ఇచ్చారు. అయితే ఈ సినిమాకు హీరోగా నితిన్ ఫస్ట్ ఛాయిస్ కాదట. విక్రమ్ కే కుమార్ అల్లు అర్జున్ తో ఈ సినిమా చేద్దామనకున్నాడట. బన్నీకి కథ కూడా చెప్పాడట. అయితే అప్పటికే అల్లు అర్జున్ చేతిలో పలు సినిమాలు ఉండడంతో ఇష్క్ సినిమాపై పెద్దగా ఆసక్తి చూపించలేదట. దీంతో ఆ మూవీ ని నితిన్ తో చేసి సూపర్ సక్సెస్ కొట్టారు విక్రమ్ కే కేమార్.. ఈ సినిమాతోనే 13 ఫ్లాప్ సినిమాలకు చెక్ పెడుతూ సూపర్ సక్సెస్ అందుకున్నాడు హీరో నితిన్.

కేవలం ఇష్క్ ఒక్కటే కాదు వివిధ కారణాలతో అల్లు అర్జున్ రిజెక్ట్ చేసిన సినిమాల్లో కొన్ని సూపర్ హిట్ మూవీస్ కూడా ఉన్నాయి. జయం, భద్ర, బొమ్మరిల్లు, 100 % లవ్, అర్జున్ రెడ్డి, పండగ చేస్కో, నాని గ్యాంగ్ లీడర్ సినిమాలు కూడా మొదట అల్లు అర్జున్ దగ్గరకే వచ్చాయట. అయితే వివిధ కారణాలతో బన్నీ వాటిని వద్దనుకున్నాడట. ప్రస్తుతం అట్లీ కుమార్ దర్శకత్వంలో ఓ పాన్ వరల్డ్ మూవీ చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ పాన్ వరల్డ్ మూవీలో బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తోంది. సుమారు 800 కోట్ల భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తోంది సన్ పిక్చర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో హాలీవుడ్ లెవెల్ లో ఈ మూవీ తెరకెక్కనుందని సమాచారం.





## బాబోయ్ వీరికి ?బొప్పాయి వెరీ డేంజర్..!

బొప్పాయిలో పపైన్ ఉంటుంది. బొప్పాయి తినడం వల్ల గర్భధారణ సమయంలో గర్భాశయంలో సంకోచాలు ప్రారంభమవుతాయి. ఇవి సమయానికి ముందే ప్రసవానికి కారణమవుతాయి. కొన్నిసార్లు గర్భస్రావానికి దారితీసే ప్రమాదం ఉంది. ప్రస్తుత రోజుల్లో చాలా మంది లేటెక్స్ అలెర్జీ సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారు బొప్పాయికి దూరంగా ఉండాలి. ఒకవేళ తింటే అలర్జీ వచ్చే అవకాశం ఉంది. దాంతో దద్దుర్లు, తుమ్ములు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది , శరీరంలో వాపు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.బొప్పాయిలో విటమిన్ సి అధికంగా ఉ ంటుంది కాబట్టి కడ్నీల్లో రాళ్లు ఉన్నవారు తినకపోవడం మంచిది. ఒకవేళ తింటే కిడ్నీల్లో రాళ్ల పరిమాణం మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి బొప్పాయి అవాయిడ్ చేయడం మంచిది. బొప్పాయి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహకరిస్తుంది. అయితే ఏదైనా గుండె జబ్బుతో బాధపడేవారు మాత్రం బొప్పాయి తినకపోవడం మంచిది. ఎందుకంటే బొప్పాయిలో హృదయ స్పందనలు సక్రమంగా ఉండకుండా చేసే కొన్ని పదార్థాలు ఉంటాయి.

బొప్పాయి షుగర్ రోగులకు ఎంతో ఉపయోగకరం. అయితే చక్కెర స్థాయి తక్కువగా ఉన్నవారు లేదా హైపోగ్లైసీమియాతో బాధపడుతున్నవారు వైద్యుడి సలహాతో బొప్పాయిని తినాలి ఎందుకంటే ఇది గ్లూకోజ్ స్థాయిని తగ్గిస్తుంది. అలర్జీ ఉన్న వ్యక్తులు బొప్పాయి తింటే దురద, తుమ్ములు, శ్వాస సమస్యలు ఎదుర్కొనవచ్చు. థైరాయిడ్ సమస్యలున్న వారు ఉన్న కూడా బొప్పాయి తినకపోవడమే బెస్ట్ ఆప్షన్. కిడ్నీలో రాళ్లు ఉన్న వారు బొప్పాయి ఎక్కువగా తినడం హానికరం కావచ్చు.



## రోజూ పొద్దున్నే పసుపు నీళ్లు తాగుతున్నారా?

ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి రోజు ఉదయం పసుపు నీరు తాగుతున్నారా..? అది మంచి కంటే ఎక్కువ హాని చేస్తుందని మీకు తెలుసా..? అవును మన ఆరోగ్యానికి, వ్యాధుల నివారణకు పసుపు చాలా అవసరమని మనందరికీ తెలుసు. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సూపర్ ఫుడ్ గా పనిచేస్తుంది. కానీ మీరు ప్రతిరోజూ ఎక్కువగా పసుపు నీరు తాగితే, అది శరీరంపై అనేక హానికరమైన ప్రభావాలను చూపుతుంది. పసుపులోని కర్కుమిన్ అధిక పరిమాణంలో తీసుకుంటే, అది కాలేయ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను చూపుతుంది. ఇది ఆమ్లత్వం, నొప్పి, గ్యాస్, గుండెల్లో మంట వంటి కడుపు సమస్యలను కలిగిస్తుంది.

పాలు లేదా నీటితో కలిపి పసుపును ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. కాలేయం రక్తాన్ని శుద్ధి చేయడానికి, ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడే ఒక ముఖ్యమైన అవయవం. అధిక పసుపు కాలేయంపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. అంతేకాదు. పసుపు నీటిని ఎక్కువగా తాగడం, పచ్చి పసుపును తినడం వల్ల కూడా చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీనివల్ల దద్దుర్లు, దురద, ఇతర చర్మ సమస్యలు వస్తాయి.

మీకు మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉంటే, మీరు పసుపు ఎక్కువగా తీసుకుంటున్నారా ? అనేదానిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పసుపులో ఆక్సలేట్ అనే పదార్థం ఉంటుంది. ఇది పెద్ద పరిమాణంలో శరీరంలోకి ప్రవేశించినప్పుడు, అది కాల్షియంతో కలిసి కాల్షియం ఆక్సలేట్‌ను ఏర్పరుస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. పరిమిత పరిమాణంలో పసుపు మంచిది. కానీ, ప్రతిరోజూ అవసరమైన దానికంటే ఎక్కువ తీసుకోవడం మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది.పరిశోధన ప్రకారం, పసుపు నీరు అధిక రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. పసుపును సరైన పరిమాణంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర, రక్తపోటు స్థాయిలు నిర్వహించబడతాయి. అయితే, ఎక్కువ పసుపు నీరు తీసుకోవడం వల్ల అధిక రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఇది ప్రమాదకరం కావచ్చు. పసుపు శరీరంలో ఇనుము శోషణను తగ్గిస్తుంది. దీని అర్థం మీరు పసుపును అధిక పరిమాణంలో తీసుకుంటే, ఆహారంలోని ఇనుము శరీరం ద్వారా సరిగ్గా గ్రహించబడదు. ఇది రక్తహీనతకు దారితీస్తుంది. అందువల్ల, పసుపును ఎక్కువ తీసుకోవడం ఇప్పటికే ఐరన్ లోపం, రక్తహీనత ఉన్నవారికి హానికరం అవుతుంది.

పసుపు సహజంగా రక్తాన్ని పలుచబరిచే మందు. అయితే, మీరు ఇప్పటికే రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకుంటుంటే, పసుపును మితంగా తీసుకోవాలి. ఎక్కువగా పసుపు తీసుకోవడం వల్ల రక్తస్రావం సమస్యలు వస్తాయి.

పసుపు ఎంత మోతాదులో తీసుకోవాలి?

పసుపు మన ఆరోగ్యానికి చాలా అవసరం. ఆయుర్వేదం, వైద్య శాస్త్రం రెండూ దీనిని ప్రయోజనకరంగా భావిస్తాయి. అయితే, పసుపు నీటిని ఔషధంగా రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. మీరు పసుపు నీటిని తాగాలనుకుంటే, పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. రోజుకు ఒక చిటికెడు లేదా గరిష్టంగా అర టీస్పూన్ పసుపు పొడి శరీరానికి సరిపోతుంది.

## టీ20ల్లో బుమ్రా రికార్డు బద్దలు..... చరిత్ర సృష్టించిన వరుణ్ చక్రవర్తి

టీమ్‌ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అరుదైన ఘనత సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమ రేటింగ్ సాధించిన భారత బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇప్పటి వరకు జస్‌ప్రీత్ బుమ్రా పేరిట ఉన్న రికార్డును బద్దలుగొట్టి.. కెరీర్ బెస్ట్ రేటింగ్ సాధించాడు. టీ20 వరల్డ్ నేపథ్యంలో భారత డిఫెన్స్ విభాగంలో వరణ్ చక్రవర్తి ఉండటం టీమ్‌ఇండియాకు మంచి పరిణామంగా కనిపిస్తోంది. కాగా, ఇటీవల ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కేకేఆర్ వరుణ్ చక్రవర్తిని రిటైన్ చేసుకుంది.

ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో వరుణ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. సఫారీలతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఇప్పటి రెండేసి వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా 6.75 ఎకానమీతో వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి.. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 818 పాయింట్లు సాధించాడు. దీంతో రెండో ర్యాంకర్ జేకబ్ డఫీ (699 పాయింట్లు)కి అందనంత దూరంలో నిలిచాడు. జాకబ్ కంటే 119 పాయింట్లు చక్రవర్తికి ఎక్కువగా ఉన్నాయి. 2017లో బుమ్రా కెరీర్ బెస్ట్ 783 రేటింగ్ పాయింట్లతో ఈ ఘనత సాధించాడు. వరుణ్ చక్రవర్తి ఇప్పుడు దాన్ని అధిగమించాడు.

టీ20 వరల్డ్ కప్‌లో కీలక పాత్ర..

గతేడాది బార్బడోస్‌లో టీమ్‌ఇండియా ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ టైటిల్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. అయితే టీమ్‌ఇండియా ఆ టైటిల్‌ను మరోసారి చేజిక్కించుకోవడానికి.. దాదాపు రెండు నెలల సమయమే ఉంది. ఈ తరుణంలో వరుణ్ చక్రవర్తి టీమ్‌లో ఉండటం భారతదేశానికి మంచి పరిణామమే. రెండోసారి టీమ్‌ఇండియా టీ20 వరల్డ్ కప్ ట్రోఫీని గెలుచుకునే.. ప్రయత్నంలో చక్రవర్తి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

మరోవైపు, లెఫ్ట్‌హ్యాండ్ సీమర్ అర్షదీప్ సింగ్.. దక్షిణాఫ్రికాతో జరిగుతున్న టీ20 సిరీస్‌లోని మూడో మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన అర్షదీప్ సింగ్.. ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని.. 16వ ప్లేస్‌కు చేరుకున్నాడు. అదే సమయంలో, దక్షిణాఫ్రికాకు చెందిన మార్కో జాన్సెన్ (14 స్థానాలు మెరుగుపడి 25వ స్థానానికి), లుంగీ ఎంగిడి (11 స్థానాలు మెరుగుపడి 44వ స్థానానికి), ఓట్నీల్ బార్ట్‌మాన్ టాప్ 100 కింది నుంచి 68వ స్థానానికి చేరుకున్నారు.



## చెన్నై సూపర్ కింగ్స్ లోకి సంజూ శాంసన్‌ను తీసుకోవడానికి కారణం ధోనీయేనా

ఐపీఎల్‌లో దాదాపు 12 ఏళ్ల పాటు రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు స్టార్ ప్లేయర్ సంజూ శాంసన్. గత నెలలో నాటకీయ పరిణామాల మధ్య సీఎస్‌కే ఇతడిని ట్రేడింగ్ ద్వారా జట్టులోకి తీసుకుంది. దీనికి బదులుగా రవీంద్ర జడేజా, సామ్ కరన్ రాజస్థాన్ జట్టులోకి వెళ్లారు. ప్రస్తుతం అతడికి ఉన్న రూ. 18 కోట్ల ఫీజుకే సంజూను సీఎస్‌కే జట్టులోకి తీసుకుంది. అయితే సంజూ శాంసన్‌ను ఏరికోరి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఎందుకు జట్టులోకి తీసుకుంది అనే దానిపై అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ విషయంపై తాజాగా సీఎస్‌కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. ఈ ట్రేడింగ్ వెనుక ఉద్దేశమేంటో తెలిపాడు.

ఈ సందర్భంగా దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ భవిష్యత్తు.. ఈ ట్రేడింగ్‌లో ఎలా కీలక పాత్ర పోషించిందో వివరించారు స్టీఫెన్ ఫ్లెమింగ్. ధోనీ రిటైర్మెంట్ తర్వాత.. టీమ్ ఫ్యూచర్ కోసం సన్నాహాలు చేయాలని సీఎస్‌కే అనుకుంటోందని చెప్పాడు. అందుకే శాంసన్‌ను జట్టులోకి తీసుకున్నామని ఫ్లెమింగ్ తెలిపాడు. "మా (సీఎస్‌కే) ఓపెనింగ్ బ్యాటింగ్ ఇంకా కొంత బలహీనంగా ఉందని మేము భావించాము. అంతేకాకుండా ఏదో ఒక సమయంలో ధోనీ జట్టు నుంచి తప్పుకుంటాడనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నాము. మరోవైపు, సంజూ ఒక అంతర్జాతీయ స్థాయి ఆటగాడు. అతను తన పాత్రను చాలా చక్కగా పోషిస్తాడని అనుకున్నాం. అందుకే జట్టులోకి తీసుకున్నారం. ఇది ధోనీ తర్వాత తరం వారసత్వ ప్రణాళిక మాత్రమే కాదు. పూర్తిగా జట్టును పునరుత్తేజపరచడం మా ఉద్దేశం. రెండేళ్ల తర్వాతే కాదు.. ఆరేళ్ల తర్వాత కూడా చెన్నై జట్టు ఎలా ఉంటుందో చూడటం కూడా దీని ఉద్దేశం" అని న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ పేర్కొన్నాడు.

కాగా, 44 ఏళ్ల ధోనీ తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. తను ఆడాలనుకున్నా పరిస్థితులు సహకరించే అవకాశం లేదు. ఇక కేరళకు చెందిన సంజూ వయసు ఇప్పుడు కేవలం 31 సంవత్సరాలే. ఒకవేళ అతడు తన ఫామ్, ఫిట్‌నెస్‌ను కొనసాగించగలిగితే.. కనీసం మరో ఐపీఎల్ సీజన్ వరకు అయినా సీఎస్‌కే తరఫున ఆడే అవకాశం ఉంది. చెన్నై జట్టులో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఫామ్ నిలకడగా ఉంటే.. సారథ్య బాధ్యతలు కూడా అప్పగించే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు.

కాగా, అనుభవం ఉన్న ప్లేయర్లను తీసుకోవడంలో చెన్నై పెట్టింది పేరు. అయితే అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ 2026 మినీ వేలంలో మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యంగ్ ప్లేయర్లపై భారీ ఇన్వెస్ట్ చేసింది. అందులో భాగంగా అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వికెట్ కీపర్ బ్యాటర్ కార్తిక్ శర్మ, ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్‌ను రూ.14.2 కోట్ల చొప్పున కొనుగోలు చేసింది. వీరితో పాటు బౌలింగ్ విభాగంలో మాట్ హెన్రీ, అకీల్ హుస్సేన్‌ను కూడా తీసుకుంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jaganna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com